REGD. NO. H 18

విడి ప్రతి 0–30 పై.

18–10–68 శుక్రవారం

కృష్ణా ఫెర్టిలైజర్సు
(గాంధిపార్కు ఎదుట)
కోవూరు
మా వద్ద ఐదేశీయమైన అన్ని రకాల ఎరువులు, ప్యారీకంపెనీవారి సూపర్ ఫాస్పేటు, కోరమండల్ వారి గ్రోమోర్ యెరువులు – ఇంకను అన్ని రకాల తెగుళ్ళమందులు సరసమయిన ధరలకు లభ్యమగును.

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 40 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 41

19.10.68 శనివారం నుండి
నెల్లూరు
శ్రీ లీలామహల్ లో
How to Steal a Million
ఘరానా గజదొంగ
ఆడ్రేహెప్బర్న్ – పీటర్ ఓటూల్
(కలర్‌పిక్చర్.)

## మళ్లీ విడిచి వీధికెక్కిన జిల్లాకాంగ్రెస్ రాజకీయాలు

# పిల్లులన్నీ హైదరాబాదు పోయ్యాయి!

# ముఖ్యమంత్రి కడకు మూడవ పేరు సూచిస్తాడా?

# పోటీ జరిగితే పరిస్థితి ఏవిధంగా వుంటుంది?

జిల్లాకాంగ్రెస్ రాజకీయాలు మళ్లీ విడిచి వీధికెక్కాయి. జిల్లాకాంగ్రెస్ రాజకీయాలనడంకంటే, జిల్లాకాంగ్రెస్ నాయకులు విడిచి వీధికెక్కారనడం సముచితంగా వుంటుంది. జిల్లాకాంగ్రెస్ నాయకులందరూ రభసపట్టారనడం సమంజసం కాదేమోననికూడా అనిపిస్తుంది. 14 తేది జరుగవలసిన అధ్యక్ష కార్యవర్గ ఎన్నిక కోర్టు ఉత్తరువుతో ఆగిపోయింది. జిల్లాకాంగ్రెస్ పిల్లులన్నీ తీర్పుకోసం హైదరాబాదు పోయివున్నవి. తదనుగుణమైన తీర్పు ఈరోజు తేలిపోగలదని ఆశింపబడుతున్నది.

జి. ప. ఛైర్మెన్ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి మరొకసారి మెరుపువలె మిరుమిట్లు గొలిపాడు. ముందువెనుక చూపులేని సాహసోపేతమైన, సంచలనాత్మకమైన పథగామిత్వానికి తనకు తానే సాటి అని మరొకసారి రుజువుచేసుకున్నాడు. అతిరథ మహారథ సమూహ బృహత్ప్రయత్నాన్ని అవలీలగా నిరోధించగలిగాడు. జిల్లాలో మరొకసారి వర్గాల పునర్వ్యవస్థీకరణకు కారకుడయ్యాడు. సంవత్సరన్నరక్రితం తనలోవచ్చిన పరివర్తనను పరిపూర్తి చేసుకున్నాడు. జిల్లారాజకీయాలను పునర్ రసవంతం చేశాడు!

వసంతంలో చిగిర్చడం, గ్రీష్మంలో రాలిపోవడంవంటి ప్రకృతి ధర్మంవలెనే; డిసెంబరు మాసానికి – చంద్రశేఖరరెడ్డిగారి రాజకీయాలకు ఏదో అనిర్వచనీయమైన, అవ్యక్తమైన సంబంధం వున్నదా అనిపిస్తుంది. లేకుంటే వారి రాజకీయ జీవితంలో విప్లవ సమమైన మార్పువచ్చింది డిసెంబరులో; ఆ మార్పునుండి మరొక మార్పు పొడసూపింది డిసెంబరు సమీపంలోనే; ఇప్పుడు మళ్లీ మార్పు డిసెంబరు దగ్గరపడుతున్న సమయంలోనే! అందువల్లే చంద్రశేఖరరెడ్డి రాజకీయాలకు డిసెంబరుకు ఏదో దగ్గరబంధుత్వం వున్నదనుకోవలసి వస్తున్నది.

జిల్లాకాంగ్రెస్‌అధ్యక్ష కార్యవర్గ ఎన్నిక 14తేది జరుగవలసినట్లు ముఖ్యమంత్రిగారి (ప్రదేశ్ కాంగ్రెస్ రిటర్నింగ్ ఆఫీసరు గారు) అనుమతితో, జిల్లా రిటర్నింగ్ ఆఫీసరు కాంతయ్య పేరుతో టి. సి. కొండయ్యగారు సభ్యులందరికి నోటీసులు జారీచేయించారు. ఆనం సంజీవరెడ్డిగారి అనుకూలత వుంది; అనుకూలత కాకపోయినా, చంద్రశేఖరరెడ్డిగారి వ్యతిరేక ప్రయత్నం బయటకు కనపడలేదు. అందువల్ల ఎన్నికనందడి చప్పుడులేకుండా జరిగిపోతుందనుకున్నాము. జిల్లాకాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికవంటి ముఖ్య విషయం నెల్లూరులో వున్నవుడు, చంద్రశేఖరరెడ్డి సర్వసంగ పరిత్యాగిగా కోటలోకూర్చుని వ్యవసాయకృషిలో నిమగ్నుడు కావడానికి హేతువేమిటా అనేది ఈ పరిశీలకుని వూహకందలేదు. ఈ విషయంలో చంద్రశేఖరరెడ్డిగారికున్న విముఖత, అనంతృప్తి వారి ఈ అనాసక్త వైఖరికి కారణమేమోననుకున్నాము. అందువల్లే, ఒక వర్గం నుండి ఏ సమాచారమూ అందలేదని గత వారం మేము ప్రస్తావించాము. శుక్రవారం రాత్రివరకు మాకు తెలియదు;సబ్‌కోర్టు స్టే యిచ్చినతర్వాత కాని తెలియదు. స్టేకోరుతూ కోర్టులో దావాచేయడం కొందరికి తెలిసివుండవచ్చును. (?) వట్టుందికాని, మావరకు రాలేదు. స్టేవార్త విన్నతర్వాత అనుకున్నాము; చంద్రశేఖరరెడ్డిగారి మౌనానికి, కోట మకాముకు కారణం–ఈ ప్రసవవేదనేనని. చిట్టమూరు సర్‌పంచ్ శ్రీ గణపర్తి మార్కండేయనాయుడు పేరుతో స్టే కోరబడడం, కోర్టు మంజూరు చేయడం జరిగింది. మార్కండేయనాయుడుగారు జిల్లా కాంగ్రెస్ కార్యదర్శుల్లో ఒకరని స్టే వార్తతోపాటు చంద్రశేఖరరెడ్డిగారు మాకు వినిపించారు. అసాధారణమైన ఈచర్యవెనుక చంద్రశేఖరరెడ్డిగారివ్రమేయంకంటే,వారితమ్ముడుశ్రీనివాసులురెడ్డిగారి పట్టుదలే ఎక్కువని తెలిసింది. సడలింపులేని పట్టుదలకు శ్రీనివాసులు రెడ్డి పేరు.





జిల్లా రాజకీయాలలో మూడుస్తంభాలు!

చంద్రశేఖరరెడ్డిగారి ఈ అసాధారణ వైఖరి, చర్య ఆశ్చర్యం కల్గించినా, కాంగ్రెస్‌వాదిగా ఆ చర్యకు గడంగడం తప్పయినా, రాజకీయవాదిగా చంద్రశేఖరరెడ్డిగారి దృష్టినుండి చూచినప్పుడు, అపరాధం చేశాడనలేము. రాజకీయాలలో గమ్యం ముఖ్యంగాని, మార్గం ప్రధానం కాదనే నమ్మకం పాతుకపోయిన ఈరోజుల్లో, ఏ అసహ్యపు వ్యవహారాన్ని కూడా తప్పని చెప్పలేము. కాంగ్రెసేతర పార్టీలతో, వ్యక్తులతోచేరి కాంగ్రెస్ ద్రోహంచేయడం తప్పుగా పరిగణింపబడని ఈరోజుల్లో, ఒక ఎన్నిక జరగకుండాచేయుటకు కోర్టును సాధనంగా వుపయోగించుకోవడం మహాపరాధమని ఆరోపించలేము. కాంగ్రెస్ అభ్యర్థులను ఓడగొట్టి గెల్చినవారు పదహారణాల కాంగ్రెస్‌వాదులుగా స్వీకరించబడుతున్న సమయంలో, కోర్టుకెక్కడమే క్రమశిక్షణా విరుద్ధచర్యఅని నిందించలేము. అందువల్ల చంద్రశేఖరరెడ్డిగారి చర్యను ఎన్నడంకంటే, కాంగ్రెస్ నేటి దౌర్భాగ్య దౌర్బల్య స్థితికి విచారించడం బాగుంటుంది!

బాధ్యతగల చంద్రశేఖరరెడ్డి ఈపనికి ఎందుకు పూనుకున్నాడు? మరొకమార్గం

—కొరవ 7 వ పేజీలో

ఖాదీవస్త్రములపై 10% రిబేటు యివ్వబడును
పొందూరు ఖద్దరు
జరీఅంచు ధోవతులు - షర్టింగులు - కండువాలు, శిల్కులు లభించును.
—: స్వదేశీ :—
ఖాదీ భాండార్
ట్రంకురోడ్డు (ఆంధ్రాబ్యాంకుప్రక్కన) నెల్లూరు
ఖాదీమార్గమే శ్రేయోమార్గము - మీ కుటుంబమంతా ఖద్దరునే వాడండి.

అన్ని రకాలలో క్రొత్తదనానికి
పేరు సార్థకము చేసుకున్నది
నవీన్ వస్త్రాలయ
CLOTH MERCHANTS
ట్రంకురోడ్డు — నెల్లూరు
ఫోన్ : 338.

